880) బౌళి

ప॥ ఓహో యెంతటి వాడే వొద్దనున్న వాడే । సాహసపు గుణములచతురుడా యితడు ॥

చ॥ జలధిలో బవళించి జలనిధి బంధించి । జలనిధి కన్యకను సరిబెండ్లాడి ।
జలనిధిలో నీది జలనిధి మథియించి । జలధి వెరించిన చలమరాయితడు ॥

చ॥ ధరణికి బతియై ధరణి గ్రుంగిన నెత్తి । ధరణి కూతురు దానె తగ బెండ్లాడి ।
ధరణి పాదము మోపి ధరణి భారము దించి । ధరణీ ధరుడైన దైవమా ఇతడు ॥

చ॥ కొండ గొడుగుగ నెత్తి కొండ దూటు పడవేసి । కొండకిందగుదురై కూచుండి ।
కొండపై శ్రీవేంకటాద్రి కోనేటి రాయడై । కొండ వంటి దేవుడైన కోవిదుడా ఇతడు ॥